క్లుప్తంగా

బీఆర్‌ఎస్ హయాంలోనే అభివృద్ధి

చిన్నచింతకుంట: బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం చిన్నచింతకుంట మండలంలోని ఉద్యాల గ్రామంలో ఎంపీ నిధులతో నిర్మించిన ఎంబీ హెర్మోన్ చర్చి ప్రహరీని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్లలో కేసీఆర్ రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కృషి చేశాడన్నారు. నాయకులు పాల్గొన్నారు.

చిన్నారెడ్డికి సముచిత స్థానం దక్కింది

గండేడ్: కాంగ్రెస్ సీనియర్ నేత చిన్నారెడ్డి సేవలకు తగిన గుర్తింపు లభించిందని పార్టీ మండల అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా పార్టీకి ఆయన సేవలు చేశారని అన్నారు. రేవంత్‌రెడ్డి హయాంలో సముచిత స్థానం దక్కిందని.. హర్షం వ్యక్తం చేశారు. నాయకులు పాల్గొన్నారు.

బహిరంగసభకు తరలిరండి

కోయిల్‌కొండ: కమ్యూనిస్ట్ పార్టీల ఆధ్వర్యంలో మార్చి 3, 4, 5వ తేదీల్లో నిర్వహించే ఐక్యత మహాసభలకు తరలివచ్చి విజయవంతం చేయాలని సీపీఐ డివిజన్ నాయకులు ఎదురింటి నర్సిములు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మహాసభల పోస్టర్‌ను విడుదల చేశారు. నాయకులు పాల్గొన్నారు.

విజయం కోసం శ్రమిస్తాం

స్టేషన్ మహబూబ్‌నగర్: కాంగ్రెస్ పార్టీ కన్న తల్లి లాంటిదని, పార్టీకి నష్టం కలిగించే పనులు ఎన్నటికీ చేయమని అసెంబ్లీ యువజన అధ్యక్షుడు జె.చంద్రశేఖర్ అన్నారు. జిల్లా కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల తన ఆవేదనను తెలిపానని, తప్పుగా భావిస్తే బేషరతుగా పార్టీకి క్షమాపణలు చెబుతున్నట్లు వివరించారు. రానున్న ఎన్నికల్లో విజయం కోసం శ్రమిస్తామని తెలిపారు. కుర్వ నరేష్, రాఘవేందర్, శంసోద్దీన్, శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రెయిన్‌బో లో పేరెంట్స్ స్పోర్ట్స్ ఫెస్టివల్



జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): పట్టణంలోని రెయిన్ బో స్కూల్‌లో పేరెంట్స్ స్పోర్ట్స్ ఫెస్ట్ ఘనంగా నిర్వహించారు. ఆదివారం స్కూల్ ఆవరణలో నిర్వహించిన ఈ ఫెస్ట్‌కు పెద్ద సంఖ్యతో విద్యార్థుల తల్లిదండ్రులు హాజరు అయ్యారు. ఎప్పుడు ఒత్తిడితో విరామం లేకుండా గడుపుతున్న జీవితానికి ఆటవిడుపుగా ఈ క్రీడోత్సవం ఏర్పాటు చేసినట్లు స్కూల్ కరస్పాండెంట్ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఆటల్లో గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. ప్రిన్సిపాల్ మమత, వైస్ ప్రిన్సిపాల్ నరేష్ పాల్గొన్నారు.

మైసమ్మ చెంత భక్త జనం



నవాబుపేట: మండల పరిధిలోని మైసమ్మఆలయానికి ఆదివారం భక్త జనం తండోపతండాలుగా వచ్చి పూజలు చేశారు. అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. నైవేద్యాలు సమర్పించారు. చెట్ల నీడన సేదతీరారు.

పరామర్శ

భూత్పూర్: శేరిపల్లి (హెచ్)కి చెందిన సింగిల్ విండో మాజీ చైర్మన్ నర్సింహా రెడ్డి మాతృమూర్తి ఆదివారం ఉదయం మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి నర్సింహరెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. నారాయణ గౌడ్, సత్యనారాయణ, కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, బోల వెంట్రాములు, సత్యనారాయణ ఉన్నారు.

ఆర్థికసాయం

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): సినీ హీరో బాలకృష్ణ అభిమాని సత్తార్ ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న అభిమాన సంఘం అధ్యక్షుడు బాలప్ప ఆదివారం సత్తార్ ఇంటికివెళ్లి కుటుంబ సభ్యులకు పరామర్శించారు. రూ.15 వేలు ఆర్థికసాయం చేశారు. కేదార్‌నాథ్, రామకృష్ణ, శ్రీకాంత్, తులసీచారీ, ప్రసాద్, బుచ్చిరెడ్డి, శ్రీను, రమణ పాల్గొన్నారు.

ఉపసంఘంపై హర్షం

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): ప్రభుత్వం 317 జీఓ వల్ల తలెత్తున్న సమస్యను పరిష్కరించేందుకు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేయనుండడంపై టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు రాజీవ్‌రెడ్డి, కార్యదర్శి చంద్రనాయక్‌లు ఆదివారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. అప్పటి ప్రభుత్వ నిర్ణయం వల్ల ఉద్యోగులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు.

జోరుగా ఆర్‌యూబీ పనులు



రైల్వేలైన్ కిందకు పుషింగ్ చేసిన బ్లాగ్స్



పోస్టాఫీస్ వైపు నిర్మిస్తున్న సీసీ పనులు

- బ్లాగ్స్ పుషింగ్ పూర్తి
- మూడు నెలల్లో పూర్తయిన కీలకఘట్టం
- మే వరకు అందుబాటులోకి!

జడ్చర్ల టౌన్: మున్సిపాలిటి పరిధిలో దశాబ్దాల కాలంగా వేధిస్తున్న రైల్వేగేట్ సమస్య పరిష్కారానికి నిర్మిస్తున్న ఆర్‌యూబీ పనుల్లో కీలక ఘట్టం ముగిసింది. మూడు నెలల వ్యవధిలోనే రైల్వేలైన్ కిందకు బ్లాగ్స్ తరలింపు పూర్తిచేశారు. నాలుగు రైలు లైన్ల కిందకు బ్లాగ్స్ పుషింగ్ చేయటం ఈప్రాంతంలో ఇదే కావటం గమనార్హం. దక్షిణ మధ్య రైల్వే మే నెలాఖరుకు ఆర్‌యూబీ అందుబాటులోకి తీసుకువచ్చేలా ప్రణాళికలు రూపొందించింది. అందులో భాగంగానే నిర్మాణ పనులు వేగవంతం చేసింది. గత ఏడాది మార్చినెలలో ఆర్‌యూబీ నిర్మాణం కోసం బ్లాక్స్ తయారీ పనులు ప్రారంభించారు. రైల్వేగేట్ పూర్తిగా మూసివేసి రాకపోకలు నిలిపివేశారు. బ్లాగ్స్ తయారు చేయటంతో నవంబర్ నెలలో పుషింగ్ మెథడ్‌కు ట్రయల్‌రన్ నిర్వహించి డిసెంబర్ మొదటి వారం నుంచి పనులు ప్రారంభించారు. ఎప్పటికప్పుడు రైల్వేలైన్ కింద జేసీబీ సాయంతో మట్టి తొలగించి బ్లాగ్స్ పుషింగ్ చేస్తూ వచ్చారు. ఆరు జాకీల సహాయంతో గతవారం బ్లాగ్స్ పుషింగ్ పనులు పూర్తి చేశారు. 16.5అడుగుల వెడల్పుతో (మొత్తం 12 మీటర్లు 40అడుగులు) నిర్మించిన ఆరుబ్లాగ్స్‌లో ఒకవైపు మూడు-మరోవైపు మూడింటిని పుషింగ్ చేయటం పూర్తిచేశారు. నిర్ణీత గడువులోగానే బ్లాగ్స్ పుషింగ్ చేయటం గమనార్హం. ప్రస్తుతం పోస్టాఫీస్‌వైపు ఆర్‌యూబీ సీసీ పనులు కొనసాగుతున్నాయి. మరో మూడు నెలల్లో పనులు పూర్తికానున్నాయి. ఇదే మార్గంలో బ్లాగ్స్‌తోపాటు మాన్యువల్‌గా రైల్వే లైన్ కింద కొంతభాగం బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టాల్సి ఉంది. అందుకు దక్షిణ మధ్య రైల్వే అధికారుల నుంచి అనుమతులు రావాల్సి ఉంది. ముఖ్యంగా మాన్యువల్‌గా బ్రిడ్జ్ నిర్మాణం చేయాల్సిన చోట గూడ్స్‌రైల్వేలైన్ ఉండటం వల్ల కొంత జాప్యం జరిగింది. అదే విధంగా పాతబజార్ వైపు సీసీ నిర్మాణం చేపట్టాల్సి ఉంది.

ఫార్మా కంపెనీ ఎదుట ఆందోళన



నినాదాలు చేస్తున్న నాయకులు

జడ్చర్ల: పోలేపల్లి సెజ్‌లోని ఓ ఫార్మా పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుడు పి. చంద్రశేఖర్(33) రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడని.. బాధిత కుటుంబానికి రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియాగా చెల్లించి ఆదుకోవాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సత్తయ్య డిమాండ్ చేశారు. ఆదివారం సంబంధిత ఫార్మా కంపెనీ ఎదుట ఆందోళన చేపట్టారు. పరిశ్రమ గేటు వద్ద బైఠాయించి ధర్నా చేపట్టారు. చంద్రశేఖర్‌కు భార్యా, ఇద్దరు పిల్లలు ఉన్నారని.. అతడి మరణంతో కుటుంబం రోడ్డున పడిందన్నారు. నిబంధనల మేరకు పరిశ్రమలలో పనులు చేసే వారు తిరిగి ఇంటికి చేరే వరకు పరిశ్రమదే బాధ్యత ఉంటుందన్నారు.సెజ్‌లో పరిశ్రమలు కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల సమగ్రాభివృద్ధికి కృషి



పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి

అడ్డాకుల: సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. అడ్డాకుల, శాఖాపూర్, కాటవరం, తిమ్మాయిపల్లి గ్రామాల్లో ఆదివారం ఆయన పర్యటించి సీసీరోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. సీసీరోడ్ల పనులను సకాలంలో నాణ్యవంతంగా పూర్తి చేయించే విధంగా చూడాలని నాయకులను కోరారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తుందని, ఈనెలలో మరో రెండు హామీలను నెరవేర్చనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇదిలా ఉండగా శాఖాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేశారు. పార్టీ అభివృద్ధికి పాటుపడుతున్న కార్యకర్తల సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు తోట శ్రీహరి, జగదీశ్వర్, నాగిరెడ్డి, విజయమోహన్ రెడ్డి, లక్ష్మీనారాయణ, దశరథ్‌రెడ్డి, భీమన్నయాదవ్, శరత్‌రెడ్డి, బుచ్చన్నగౌడ్, రాములు, బసదీశ్వర్, జగదీష్ తదితరులు ఉన్నారు.

28న పాలమూరులో అఖండ భజన



మాట్లాడుతున్న నరేందర్

స్టేషన్ మహబూబ్‌నగర్: అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో ఇంటింటా భజన-మన ఇంట్లో భజన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు సీమ నరేందర్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని టీఎన్‌జీవో భవన్‌లో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమితి ఆధ్వర్యంలో ఇప్పటికీ 49 బుధవారాలు భజన-మన ఇంట్లో భజన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈనెల 28న కొత్తగంజ్ బ్రిడ్జి పక్కన నీలకంఠస్వామి ఆలయంలో 50వ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు అఖండ భజన ఉంటుందన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా అయ్యప్పభక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. సమావేశంలో జనార్దన్, మంతరవి, రాంచంద్రయ్య, రామేశ్వర్, రఘురాంగౌడ్, భానుప్రకాశ్, రమేష్, యాదయ్య, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ కార్పొరేషన్‌ను పునరుద్ధరించాలి



మహబూబ్‌నగర్ రూరల్: కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కార్పొరేషన్‌ను పునరుద్ధరించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు పాండుయాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం టీఎన్జీఓస్ భవనంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడారు. బీసీ కార్పొరేషన్ ద్వారా 50 శాతం సబ్సిడీతో యువకులు వ్యాపారాలకు సరిపడా వడ్డీ లేని రుణాన్ని బ్యాంకుల ద్వారా ప్రభుత్వం ఇప్పించాలని అన్నారు. డీడీలు తీసిన గౌరెలకాపరుల సహకార సంఘం సభ్యులకు ప్రతిఒక్కరికి రూ. లక్ష రూపాయల చొప్పున వారి బ్యాంకు అకౌంట్లలో జమ చేయాలని కోరారు. పార్లమెంట్ స్థానాన్ని అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా అశోక్‌కు నియామక పత్రం అందజేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాశీనాథ్, విజయ్ మహేంద్ర, మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి సంధ్యారాణి, కౌన్సిల్ సభ్యుడు దేవేందర్ మహేంద్ర, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి శివ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్ నిర్మాతలను తయారుచేద్దాం



మెటీరియల్ అందజేస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ న్యూటౌన్: విద్యార్థులను భవిష్యత్ నిర్మాతలుగా తయారు చేసే బాధ్యత అందరిపై ఉందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. విద్యాయాత్రలో భాగంగా ఆదివారం కలెక్టరేట్‌లో యానిమేటెడ్ కంటెంట్ డిజిటల్ మెటీరియల్‌ను ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు పంపిణీ చేశారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి జిల్లాలో 50 గ్రంథాలయాలను ఏర్పాటు చేయబోతున్నట్లు వివరించారు. డీఈఓ రవీందర్, మున్సిపల్ చైర్మెన్ ఆనంద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్ మహబూబ్‌నగర్: ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఉర్దూఘర్ షాదీఖానాను ఆదివారం జిల్లా సంక్షేమ శాఖ అధికారి పాండు, మైనార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. శిథిలావస్థకు కారణాలను తెలుసుకున్నారు. ఉపయోగంలోకి తీసుకువద్దామన్నారు. అవద్‌బిన్, సాదుల్లా, సిరాజ్‌ఖాద్రీ, హనీఫ్ అహ్మద్, లక్ష్మణ్‌యాదవ్, ఫయాజ్, షోయబ్ అలీ తదితరులు ఉన్నారు.

వీరన్నపేటలో పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే యెన్నం ప్రారంభించారు. నరేష్, సత్యం, రఘు, శేఖర్, పవన్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా చౌడేశ్వరీదేవి అఖండ జ్యోతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు. కౌన్సిలర్ అంజయ్య, నలిగేశి లక్ష్మీనారాయణ, ఆంజనేయులు, నరేష్, రఘు, రాములమ్మ, భాగ్య తదితరులు పాల్గొన్నారు. క్యాంపు కార్యాలయంలో హన్వాడ నూతన అధ్యక్షుడు మహేందర్, కార్యనిర్వాహక అధ్యక్షుడు చెన్నయ్య, ప్రధాన కార్యదర్శి రాజునాయక్‌లు ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిశారు. సురేందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం



బాలాజీనగర్‌లో కాలనీ వాసులతో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): ప్రజా సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత ఇస్తామని మున్సిపల్ చైర్మన్‌ఆనంద్‌గౌడ్ అన్నారు. సమస్యలపై తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఆదివారం ఆయనను బీకేరెడ్డి కాలనీ వాసులు సన్మానించారు. పంచాయతీ కార్యదర్శి అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వెంకటయ్యగౌడ్, జీహెచ్ఎం మురళీకృష్ణ, శంకర్, పాండు, తిరుపతయ్య, సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్థానిక 11వ వార్డు పరిధిలోని బాలాజీనగర్ లో ఆదివారం మున్సిపల్ చైర్మన్ ఎ.ఆనంద్‌కుమార్‌గౌడ్ పర్యటించి స్థానికులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మెయిన్ రోడ్డు నుంచి కాలనీ లోపలి వరకు త్వరలో సీసీరోడ్డు నిర్మిస్తామన్నారు. అంతకుముందు అక్కడి ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

కనులపండువగా రథోత్సవం



గండేడ్: జంగంరెడ్డిపల్లిలో ఆదివారం తెల్లవారు జామున కనులపండువగా వేంకటేశ్వరస్వామి రథోత్సవం నిర్వహించారు. పురవీధుల గుండా ఊరేగించారు. గోవిందనామస్మరణ చేస్తూ పలువురు భక్తులు రథాన్ని లాగారు. వెన్నాచేడ్‌లోనూ తెల్లవారు జామున రథోత్సవం నిర్వహించారు. అనంతరం సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించి మహా మంగళహారతితో ఉత్సవమూర్తులకు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గండేడ్, వెన్నాచేడ్, రంగారెడ్డిపల్లి, జానంపల్లి, కొంరెడ్డిపల్లి, రెడ్డిపల్లి, సల్కర్‌పేట్ తదితర గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

ఏకమైతేనే రాజ్యాధికారం



మహబూబ్‌నగర్ రూరల్: బీసీలు ఏకమైతేనే రాజ్యాధికారం దక్కుతుందని బీసీసేన రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణయాదవ్ అన్నారు. ఆదివారం స్థానిక నాయిబ్రాహ్మణ సేవా సంఘం జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు బాలస్వామి అధ్యక్షతన పార్లమెంట్ స్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడారు. బీసీల బాగోగులు పట్టించుకోని పార్టీల జెండా మోయాల్సిన అవసరం లేదని అన్నారు. బీసీసేన నాయకులు గ్రామ స్థాయి నుంచి చైతన్య సదస్సులు నిర్వహించి ప్రజలల్లో అవగాహన కల్పించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో మహబూబ్‌నగర్ పార్లమెంట్ సీటు బీసీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. కేటాయించినవారికే సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్నయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, నారాయణపేట జిల్లా అధ్యక్షుడు నర్సిములుయాదవ్, బీసీసేన పేట జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, నాయకులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి



రాజాపూర్: యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని దోండ్లపల్లి ఎంపీటీసీ అభిమన్యురెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గ్రామంలో ఉమ్మడి మండలస్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీదేవి, నాయకులు శ్రీశైలంయాదవ్, రంజిత్‌గౌడ్ కోట్ల ప్రశాంత్, బోయశ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

గోవర్ధన్‌కు నివాళి అర్పించిన ప్రజాప్రతినిధులు



గోవర్ధన్ చిత్రపటంవద్ద కుటుంబసభ్యులు

స్టేషన్ మహబూబ్‌నగర్: టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్‌ముదిరాజ్ తండ్రి ఎ.గోవర్ధన్ ఏకదశదిన్మ కార్యక్రమాన్ని ఆదివారం స్థానిక నూతన కలెక్టరేట్ ఎదురుగా వారి వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించారు. కార్యక్రమంలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, పార్లమెంట్ సభ్యులు మన్నె శ్రీనివాస్‌రెడ్డి, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్‌రెడ్డి, ఎమ్మెల్యేలు జి.మధుసూదన్ రెడ్డి, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, వాకిడి శ్రీహరి, మాజీ మంత్రులు నిరంజన్‌రెడ్డి, డీకే అరుణ, శ్రీనివాస్‌గౌడ్, టీటీడీ బోర్డు మాజీ సభ్యులు మన్నె జీవన్‌రెడ్డితోపాటు ఇతర పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. గోవర్ధన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. గోవర్ధన్ భార్య డాక్టర్ విజయలక్ష్మి, ఎ.సంజీవ్‌ముదిరాజ్, డాక్టర్ అనుపమ, డాక్టర్ ఎ.రాజీవ్, ఇషితాసుర్, ఎ.మాధవి, జి.దీపక్, ఎ.పల్లవి, ఎం.సంజయ్, ఎ.వర్ణిక, డాక్టర్ శశాంక్, సయూరి, డాక్టర్ ఎ.విశ్వవల్లబ్, ఎ.విజయ్, ఎ.నిత్య, ఎ.రైమా, డాక్టర్ జి.అనురాగ్, డాక్టర్ స్నేహ, జి.అక్షయదీపక్, ఎం.సాయన్, ఎం.పారవ్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన బ్రహ్మోత్సవాలు



స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రం సింహగిరి లక్ష్మీ నృసింహస్వామి ఆలయం 37వ బ్రహ్మోత్సవాలు ఆదివారం ముగిశాయి. ఉదయం సుప్రభాత నిత్యోత్సవాలు, చతుస్థానార్చనలు, బాలభోగం. శాత్తుమొర, పూర్ణాహుతి, అష్టోత్తర కలశాభిషేకం నిర్వహించారు. అనంతరం చక్రతీర్థం, సాయమారాధన, అర్చన, ద్వాదశారాధన పూజలు చేశారు. మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



జానంపేటలో సమావేశమైన పూర్వ విద్యార్థులు

అడ్డాకుల: మూసాపేట మండలం జానంపేట జెడ్పీ హైస్కూల్‌లో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పాఠశాలలో 2002-03లో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఈసందర్భంగా సమావేశమయ్యారు. నాటి గురువులు లింగమయ్య, ఈశ్వర్, రాధృకృష్ణ, వెంకట్రాములు, మంజుల, షభానా, లక్ష్మణ్‌గౌడ్, తులసి, నారాయణ్‌జీ, కృష్ణయ్యతో పాటు మరి కొందరు ఉపాధ్యాయులను సత్కరించారు. అదేవిధంగా ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేక చదువుకోవాలన్న తపన ఉన్న విద్యార్థుల కోసం అందరు కలిసి 'స్నేహం కోసం' అనే ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసుకున్నట్లు వివరించారు. సందీప్‌రెడ్డి, ఆంజనేయులు, శశిధర్‌గౌడ్, ఇంతియాజ్, రాజు, సురేష్, శ్రీనివాసులు, శేఖర్, హరికృష్ణ తదితరులు ఉన్నారు.

నవాబుపేట: కొల్లూర్, చౌడూర్ జెడ్పీ పాఠశాలల పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు.

భూత్పూర్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థులు (2007-08) ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. నాటి గురువులు వామన్‌కుమార్, దేవదానం, శివాజీ, రవికుమార్, జగదీశ్వర్‌లను సత్కరించారు.



కొల్లూర్‌లో..



భూత్పూర్‌లో..

దళితులపై దాడులు పెరిగాయి



మహబూబ్‌నగర్ రూరల్: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని కేవీపీఎస్ రాష్ట్ర నాయకుడు ఎ.రాములు అన్నారు. ఆదివారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో కేవీపీఎస్ సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఉత్తర భారతదేశంలో దళితులపై దాడులు, హత్యలు, దౌర్జన్యాలు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని ధ్వంసం చేయడానికి పూనుకొంటున్నారని ఆరోపించారు. రాజ్యాంగానికి జరిగే ప్రమాదాన్ని వివరిస్తూ మార్చి 1 నుంచి క్యాంపెయిన్ చేయాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్‌లో కుల వ్యవస్థ, అంటరానితనానికి వ్యతిరేకంగా కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎం.మాణిక్యంరాజు, పట్టణ కార్యదర్శి ఆది విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

స్టేషన్ మహబూబ్‌నగర్: కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని డీసీసీ అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. పార్టీ సభ్యత్వం కలిగిన 25వ వార్డుకు చెందిన అబ్దుల్ ఘనీ ఇటీవలే మరణించగా.. మంజూరైన రూ.2లక్షల బీమా చెక్‌ను ఆదివారం జిల్లా కార్యాలయంలో ఘనీ భార్య రసూల్‌బీకి అందజేశారు. మైనార్టీసెల్ అధ్యక్షుడు మహ్మద్ ఫయాజ్, నాయకులు ఎం.సురేందర్‌రెడ్డి, సిరాజ్‌ఖాద్రీ, లక్ష్మణ్‌యాదవ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.